# ప్రాణమయ కోశము (లేక) ఈథరిక్ డబుల్

ఎ.ఇ. పోవెల్ గారి 'ఈథరిక్ డబుల్' పుస్తకము నుంచి సంగ్రహించబడినది.

ఆధ్యాత్మిక విద్య నేర్చుకొనే ప్రతి విద్యార్థికి, మనిషి ఒక స్థూలదేహమేకాక ఇంకా అనేక సూక్ష్మ, మానసిక శరీరాలు కలిగియుంటాడని, వాటి ద్వారా స్థూలజగత్తులో ఎలా సంచరిస్తాడో ఇతర తలాలలో అదే విధంగా, ఆయా శరీరాలతో సంచరించవచ్చు అని తెలుసు. ఆధ్యాత్మిక విద్యను నేర్చుకునే సాధకుడు భౌతిక పదార్థమును ఏడు రకాలుగ లేక విభిన్న సాంద్రత కలవిగా గుర్తిస్తాడు. అవి –

E1అటామిక్ (Atomic)

E2 సబ్అటామిక్ (Sub-Atomic)

E3 సూపర్ ఈథరిక్ (Super Etheric)

E4 ఈథరిక్ (Etheric)

వాయుస్థితి (Gaseous)

ద్రవస్థితి (Liquid)

ఘనస్థితి (Solid)

స్థూల శరీర నిర్మాణములో పైన చెప్పిన అన్నిరకాల పదార్థాల కణాలు ఉపయోగించపడతాయి. స్థూలశరీరాన్ని ముఖ్యంగా రెండు విభాగాలుగ విభజించవచ్చు.

1. స్థూల (Solid), ద్రవ (Liquid), వాయు (Gaseous) కణాలతో నిర్మించబడ్డ అన్నమయ కోశము.

2. మిగతా నాలుగు అతి సూక్ష్మమైన భౌతిక కణాలతో (E1 – E4) నిర్మించబడిన ప్రాణమయ కోశము. ఈ 'ప్రాణమయ కోశాన్నే' (Etheric body) లేక 'ఈథరిక్ డబుల్' (Etheric double) అని అంటారు. రెండు సుస్పష్టముగా వేరువేరుగా ఉండే ఈథరిక్ డబుల్, యాస్ట్రల్ బాడీల మధ్య గందరగోళము ఉండకూడదు. భారతీయులు ఆధ్యాత్మికతలో ఈథరిక్ డబుల్ని ప్రాణమయ కోశము లేక ప్రాణము యొక్క ఉపాధిగా చెబుతారు. రాజయోగములో ఈథరిక్ డబుల్ (ప్రాణమయ కోశము) ను సాంద్ర శరీరాన్ని (అన్నయమ కోశము) కలిపి ఆత్మ యొక్క 'స్థూల శరీరము'గా చెప్పవచ్చు.

స్థూల శరీరములోని ప్రతి స్థూల, ద్రవ, వాయు కణాలు ఈథరిక్ లేక ప్రాణకణముల తొడుగు కలిగి ఉంటాయి. అందువల్ల ప్రాణమయ కోశము స్థూల శరీరము యొక్క ఖచ్చితమైన నమూన (duplicate) గా ఏర్పడుతుంది. అందుకే దీనిని 'ఈథరిక్ డబుల్' అంటారు. ఈథరిక్ డబుల్, సూర్యుడి నుండి వచ్చే జీవనీ శక్తిని గ్రహించడము, సరఫరా చేయడం వల్ల స్థూల శరీర ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్య వలయంగా చెప్పుకుంటాం. పరిమాణములో సుమారు ఒక పావు అంగుళము శరీరము లేక ఆరోగ్య వలయము, చర్మము యొక్క ఉపరితలము పైన విస్తరించి ఉంటుంది. కాని సాధారణముగా ఆరోగ్య వలయము చర్మము కంటే పైకి అనేక అంగుళములు విస్తరించి ఉంటుంది. స్థూల, ప్రాణమయ శరీరాలు ఇంత దగ్గరగా పెనవేసుకుని ఉంటాయి కనుక భౌతిక శరీరాన్ని శుద్ధి చేసే చర్యలన్నీ ప్రాణమయ కోశాన్ని (Etheric body) కూడా శుద్ధి చేస్తాయి. 'ఈథరిక్ డబుల్' లో ఉండే ఈథరిక్ పదార్థంలోని నాలుగు విభిన్న కణాలు ఈ విధంగా ఉంటాయి.

1. ఈథరిక్ (E4) : విద్యుత్తుకు, శబ్దానికి వాహకముగా పని చేస్తుంది.

2. సూపర్ ఈథరిక్ (E3) : కాంతికి వాహకము.

3. సబ్ అటామిక్ (E2) : సూక్ష్మ విద్యుత్ వాహకము

4. అటామిక్ (E1) : మసిష్కము నుండి మస్థిష్కమునకు అలోచనల సంప్రేక్షణాలకు వాహకము.

**థియోసఫీ ప్రకారము ఈథరిక్ కణాల ఉదాహరణలు:**

| గుప్తజ్ఞాన రసాయన శాస్త్రము | భౌతిక శాస్త్రము | ఉదాహరణ |
|---|---|---|
| E1 – అటామిక్ | విద్యుత్కణ సంబంధ | ఎలక్ట్రాను |
| E2 – సబ్ అటామిక్ | ధన కేంద్రకం | ఆల్ఫ అణువు |
| E3 – సూపర్ ఈథరిక్ | తటస్థ కేంద్రకం | న్యూట్రాన్ |
| E4 – ఈథరిక్ | పరమాణువు | అప్పుడే ఏర్పడిన నైట్రోజన్ హైడ్రోజన్ పరమాణువు |
| వాయు | అణువు | హైడ్రోజన్, నైట్రోజన్ లేక వాయు పదార్థాలు |

'ఈథరిక్ డబుల్' లేత ఉదారంగులో లేక నీలి–గ్రే రంగులో ఉండి, కొద్దిగా ప్రకాశవంతముగా కనబడుతుంది. స్థూల శరీరాన్ని బట్టి గరుకుగాను లేక నున్నగాను ఉంటుంది.

'ఈథరిక్ డబుల్' రెండు ముఖ్యమైన పనులు నిర్వర్తిస్తుంది.

1. ప్రాణశక్తిని గ్రహించి భౌతిక శరీరమునకు సరఫరా చేయడం.

2. కామమయ శరీరానికి (యాస్ట్రల్ బాడీ) స్థూల శరీరము లేక అన్నమయ కోశానికి మధ్య వారధిగా ఉండటం. తద్వారా భౌతిక ఇంద్రియముల అనుభవాలను ఈథరిక్ మెదడు (Etheric brain) ద్వారా, కామమయ శరీరానికి అందించడం. దానిపైన ఉన్న ఉచ్ఛ చేతనత్వ అనుభూతులను భౌతిక మెదడు (Physical brain) మరియు నాడీ వ్యవస్థ (Nervous system) కు అందజేయడం.

ఇంతే కాక, 'ఈథరిక్ డబుల్' తనలో కొన్ని శక్తి కేంద్రాలను అభివృద్ధి పరచుకొని ఈథరిక్ ప్రపంచం మరియు అనేక రకములైన ఈథరిక్ మూల లక్షణాలను గుర్తించగలుగుతుంది. ఈథరిక్ డబుల్‌కి స్వతంత్ర ఉనికి లేదు. ఇది భౌతిక శరీరములోని భాగము మాత్రమే. సాధారణముగా అరోగ్యవంతమైన వ్యక్తి యొక్క ఈథరిక్ డబుల్‌ని వేరుచేయడం చాలా కష్టము. ప్రమాదము వలన గానీ, మత్తు పదార్థముల వలన గానీ, మెస్మరిజమ్, హిప్నాటిజమ్ (వశీకరణము) వల్ల గానీ ఈథరిక్ డబుల్ వేరుచేయబడవచ్చు. ఈథరిక్ డబుల్ మస్తిష్కానికి, ఉన్నత చేతనత్వానికి (higher consciousness) మధ్య సమన్వయము లేక అనుసంధానకర్త కనుక స్థూల శరీరములో ప్రాణమయ కోశము వేరుపడినపుడు శరీరము బాహ్య స్మృతిని కోల్పోతుంది. అంతేకాక కామమయ కణాలకంటే ఎక్కువ సాంద్రత కలిగిన ఈథరిక్ కణాలు కామమయ శరీరాన్ని (Astral body) చుట్టుకుని ఉంటాయి కనుక, కామమయ చేతనత్వము యొక్క స్పందనలు బాగా తగ్గిపోతాయి. అందువలన ఇచ్చిన మత్తు ప్రభావము తగ్గినపుడు మత్తులో జరిగిన సంఘటనలు స్థూల శరీరము మస్తిష్కములో గుర్తుండవు. ఈథరిక్ బాడీకి స్థూల శరీరానికి ఎంత దగ్గర సంబంధం ఉన్నదంటే ఈథరిక్ డబుల్‌కి దెబ్బ తగిలితే దాని ప్రభావము ఒక వ్రణము (Lesion) లాగ ఏర్పడుతుంది. ఇటువంటి సంఘటనను 'ప్రతిఘాతం' (repurcussion) అంటారు. ఇటువంటి ప్రభావము కామమయ శరీరము (Astral body) వలన కూడా జరుగవచ్చు. ఈథరిక్ పదార్థము కంటికి కనిపించకపోయినా, అది భౌతిక పదార్థము కనుక చల్లదనము, వేడి, అధిక సాంద్రతను కలిగిన ఆమ్లములతో ప్రభావితమౌతుంది.

చాలాసార్లు అవయవచ్ఛేదనం (Amputation) జరిగిన తరువాత కూడా తీసివేసిన భాగము యొక్క అంగము లేని ప్రదేశములో నొప్పి కలగటము గమనిస్తూ ఉంటాము. దీనికి కారణమేమిటంటే భౌతిక అంగము లేకపోయినా దానియొక్క ఈథరిక్ శరీరము అక్కడే ఉండటము. దివ్యదృష్టి గలవారు దీనిని చూడగలుగుతారు.

Ch. Praveen, Postal Department, Khammam